WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలపై ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు [illegible] వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్
గురువారం 10 అక్టోబర్ 2024
పేజీలు :8
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

# సరస్వతీమాతగా భద్రకాళి



**ఏడో రోజుకు చేరిన శరన్నవరాత్రి ఉత్సవాలు**

వరంగల్

భద్రకాళీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఏడో రోజైన బుధవారం భద్రకాళీ అమ్మవారు సరస్వతీమాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. రక్తబీజహ దుర్గా క్రమంలో అమ్మవారికి పూజారాధన చేశారు. అమ్మవారిని రథంపై ఊరేగించారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అమ్మవారిని దర్శించుకున్నారు.

# సగం మందికీ రుణమాఫీ కాలే..

**వానకాలం పూర్తవుతున్నా రైతు భరోసా పడలే..**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

వర్ధన్నపేట

ఎన్నికల ముందు ఎలాంటి షరతులు లేకుండా రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం సంగం మందికి కూడా చేయలేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధ్వజమెత్తారు. - మిగతా3లో



# పూల పండుగకు వేళాయె

**జనంతో రద్దీగా కనిపించిన రహదారులు**

**పూలు, దుస్తుల కొనుగోళ్లతో మహిళలు బిజీబిజీ**

**ఉమ్మడి జిల్లా అంతటా కిటకిటలాడిన మార్కెట్లు**



2లో

# మాదిగ ద్రోహి ప్రధాని నరేంద్ర మోడీ

**బహుజనుల కాంక్షను చంపిన వ్యక్తి మంద కృష్ణ మాదిగ**

**మాదిగ పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి**

**ఎస్సీ వర్గీకరణ విజయం సాధించామని విజయాత్ర చేసి మళ్లీ ఇప్పుడు నిరసన కార్యక్రమాలు చేయడం ఏమిటి?**

**కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పిడమర్తి రవి**





**హైదరాబాద్ :** మాదిగ ద్రోహి ప్రధాని నరేంద్ర మోడీ అని మాదిగ పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు బుధవారం గాంధీభవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉందని మాదిగలకు సమగ్ర న్యాయం జరిగే విధంగా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలో మాదిగల 12 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా ఒక అడుగు ముందుకు వేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎన్నో ఉద్యోగ నియామకాలు అవుతుంటే అక్కడ వర్గీకరణ అమలు చేయమని మందకృష్ణ మాదిగ ఎందుకు పోరాటం చేయడం లేదని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు తీర్పు రాగానే వర్గీకరణ అయిపోయిందని సంబురాలు చేసిండుబీజేపీ, మోడీ వలన వర్గీకరణ జరిగిందని మంద కృష్ణ అంటుండుబీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎందుకు వర్గీకరణ చేస్తామని అనట్లేదుమళ్ళీ ఉద్యమానికి సిద్ధం అవుతుండుతెలంగాణలో మాదిగలు 12శాతం ఉంటే 7శాతం కోసం కొట్లాడుతుండుఎందుకంటే ఆంధ్రలో ఉన్న మాదిగలకు న్యాయం జరగాలని మంద కృష్ణ ప్రయత్నంతెలంగాణా లో బీజేపీ, టీడీపీ, కూటమి ని బలోపేతం చేయాలని ఆయన ప్రయత్నం చేస్తుండు ఎంఆర్పిఎస్ లో చదువురాని అమాయకులు ఉన్నరువాళ్లకు ఏబిసి వర్గీకరణ గురించి తెలియదన్నారు. ఆంధ్రప్రదేశ్లో మెడికల్ కౌన్సిలింగ్లో మాదిగలకు జరిగే అన్యాయం మందకృష్ణ మాదిగ కు కనిపించడం లేదా అని అన్నారు. కృష్ణ మాదిగల మాటల వెనుక బిజెపి ఉంది ఎస్సీ వర్గీకరణ విజయం సాధించామని విజయాత్ర చేసి మళ్లీ ఇప్పుడు రేవంత్ రెడ్డి అన్యాయం చేశాడంటూ నిరసన కార్యక్రమాలు చేయడం ఏమిటి? వర్గీకరణ అయిపోయింది ఇక ఉద్యమాలు లేవు అని చెప్పి మళ్ళీ ఉద్యమం ప్రారంభించడం వెనక బిజెపి పార్టీ ప్రమేయం ఉందన్న అనుమానాన్ని వ్యక్తం చేసారు. 30 సంవత్సరాల వర్గీకరణ ఉద్యమంలో నీకు కుటుంబ సభ్యుల పాత్ర ఏంటిఅని ప్రశ్నించారు. ఇక్కడ సీఎం రేవంత్ రెడ్డి ఏబిసిడి చేస్తారో అని తమ ఉనికికి ప్రమాదం వాటిల్లుతుందని ఎమ్మార్పీఎస్ లో వణుకు ప్రారంభమైందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రిజర్వేషన్ ఇవ్వడానికి సిద్ధమయ్యాడువర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో ప్రకటించిండుఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి వర్గ ఉప సంఘాన్ని కూడా వేశారన్నారు. డిసెంబర్ లోపు ఖచ్చితంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ రావడం ఖాయంపార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ పై చట్టబద్ధత కల్పించాలి అని బిజెపి ప్రభుత్వం మీద ఒత్తిడి పెట్టకుండా బిజెపి ఇచ్చిన హామీ గురించి మాట్లాడకుండా ధర్నాలు నిరసనలు ఎవరు మెప్పుకోసం మందకృష్ణ మాదిగ చేస్తున్నారని పిడమర్తి రవి ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణపై రేవంత్ రెడ్డి వెనకడుగు వేయలేదు ముందడుగు వేశారు అని మేము మాదిగ సమాజం మొత్తం భావిస్తుందన్నారు.

**భారతదేశంలో ఎస్సీ వర్గీకరణ చేసే ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రం**

భారతదేశంలో ఎస్సీ వర్గీకరణ చేసే ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి మంత్రివర్గ ఉప సంఘం దాని సిఫార్సులు మాదిగలకు అనుకూలంగా ఉంటాయని అన్నారు ఏకసభ్య కమిషన్ నియర్ నియం మాదిగల రాష్ట్రంలో 12% రిజర్వేషన్ సాధించడం కోసమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రాపోలు రాములు , కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరుమర్తి రాజు బోరెల్లి సురేష్ నక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిరహిత పాలనే ధ్యేయంగా బిజెపి పాలన



**పెద్దపల్లి :** కేంద్ర, రాష్ట్రల్లో అవినీతిరహిత పాలనే ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ముందుకు సాగుతున్నదని ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఓబీసీ మోర్చా ఆద్వర్యంలో నూతన సభ్యత్వంపై బుదవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం జెండా చౌరస్తా వద్ద సభ్యత్వం స్టాల్ ఏర్పాటు చేసి కార్యకర్తలకు సభ్యత్వం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా కన్వీనర్ రంగు శంకర్ తో కలిసి ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లాలో బీజేపీకి అనుకూల పరిస్థితులు కనపడుతున్నా యని తెలిపారు. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోదీ అహర్నిషలు కృషి చేస్తున్నారని తెలిపారు. దేశ అభివృద్ధి, శాంతి భద్రతలు కాపాడడంలో, దేశరక్షణ విషయంలో అవినీతిలేని పరిపాలన ను చూసి పెద్దసంఖ్యలో యువకులు, ప్రజలు సభ్యులుగా చేరుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదు ప్రతీ ఒక్కరిని భాగస్వాములుగా చేయాల్ని వారు పులుపు నిచ్చారు.

## పూల పండుగకు వేళాయె..

వరంగల్

పూల పండుగకు వేళయ్యింది. గురువారం సద్దుల బతుకమ్మ సందర్భంగా వాకిళ్లన్నీ పూదోటలుగా మారనుండగా ఊరూవాడ ఆడబిడ్డల ఆటాపాటలతో హోరెత్తనున్నది. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి చిన్నాపెద్దా అంతా కలిసి ఆనందోత్సాహాలతో పండుగను వైభవంగా జరుపుకొనేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో బతుకమ్మ కోసం కావాల్సిన గునుగు, తంగేడు, తదితర పూలు, దుస్తులు, ఇతర పండుగ సామగ్రి కొనుగోళ్లతో మార్కెట్లన్నీ కిక్కిరిసిపోయాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా షాపింగ్ మాల్స్, ఇతర దుకాణాలు, మెయిన్ సెంటర్లన్నీ జనంతో నిండిపోయి సందడిగా కనిపించాయి. ముఖ్యంగా హనుమకొండ చౌరస్తా, వరంగల్ చౌరస్తా, పోస్టాఫీస్ సెంటర్, సీకేఎం హాస్పిటల్ దారిలో వాహనదారులు, పాదచారులతో కిటకిటలాడాయి. బుధవారం రాత్రి వరంగల్చౌరస్తా చుట్టూ ఉన్న పలు వీధులు రాకపోకలతో రద్దీగా మారా యి. అలాగే బట్టలబజార్, పిన్నవారివీధి, మేదరివాడ, జేపీఎన్రోడ్, స్టేషన్రోడ్తో పాటు అండర్బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ను నియంత్రించకపోవడంతో బీట్బజార్ వరకు భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోవడంతో పోలీసుల తీరుపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

**బంతిపూలకు భలే డిమాండ్**

సద్దుల బతుకమ్మ సందర్భంగా బంతిపూలకు భలే గిరాకీ ఉంది. నర్సంపేట మండలంలోని గురిజాల, లక్నెపల్లి, పర్శనాయక్తండా, మాధన్నపేట, నర్సింగాపురం గ్రామాల రైతులు తాము వేసిన బంతిపూలు నర్సంపేట, వరంగల్ మార్కెట్లలో అమ్ముతుంటారు. సాధారణంగా కిలో రూ. 80 ఉండగా పండుగ సమయంలో రూ. 100 నుంచి రూ. 120 వరకు విక్రయిస్తున్నారు. సద్దుల బతుకమ్మ, దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బంతిపూలకు ఫుల్ డిమాండ్ వచ్చింది.

## సగం మందికీ రుణమఫీ కాలే..



-మొదటిపేజీ తరువాయి

వానకాలం పూర్తవుతున్నా ఇప్పటి వరకు రైతు భరోసా విడుదల చేయలేదని మండిపడ్డారు. బుధవారం ఆయన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని రామోజీకుమ్మరిగూడెం గ్రామానికి చెందిన భూక్యా బీల్యా (55) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ఎర్రబెల్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. రైతు భరోసా లేకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకొని పంటలు సాగు చేసుకుంటున్నారన్నారు. తెలంగాణ రాకముందు ఇదే పద్ధతిలో అప్పులు చేసి ఆర్థికంగా చిక్కిపోయారన్నారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత కేసీఆర్ ప్రభు త్వం రైతులకు సకాలంలో రైతుబంధు అందించడంతో రైతు కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మళ్లీ సమైక్య రాష్ట్రంలోని కష్టా లే ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల రుణాలను మాఫీ చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందన్నారు. రైతు లు ఏ మాత్రం అధైర్య పడొద్దని, బీఆర్ఎస్, కేసీఆర్ అండగా ఉంటారని ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, నాయకులు గుజ్జ సంపత్రెడ్డి, తూళ్ల కుమారస్వామి, వేణుగోపాల్రావు తదితరులున్నారు.

# ఎంబిబిఎస్ సీట్ సాధించిన నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం



ఏటూరునాగారం, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి)

శంకరాజుపల్లి గ్రామానికి చెందిన జనగాం లక్ష్మయ్య కుమారుడు జనగాం రాజేష్ మంచిర్యాలలోని మెడికల్ కాలేజీ లో ఎం.బి.బి.ఎస్ సీట్ సాధించగా విద్యార్థి ప్రతిభను అభినందించి ధనసరి సూర్య 12000/- రూపాయలు ఆర్థిక సహాయం మండల మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులతో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎ సి ఎస్ చైర్మన్ దేవులపల్లి విజయ్ కుమార్, కొండగొర్ల మోహన్,సాయిని ప్రవీణ్ కుమార్, జాడి సత్యనారాయణ,ముంద్రతి చిట్టిబాబు,సాయిని శ్రీనివాస్,జాడి వెంకటేష్,గంగరాజు, వలస ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్మారక విగ్రహావిష్కరణలు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.



రాయపర్తి మండలం, అక్టోబర్ 9 ప్రజా జ్యోతి.

రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన గూడెల్లి యాకయ్య కుమారుడు గూడెల్లి రాజేష్ , ప్రథమ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఏర్పర్చిన స్మారక విగ్రహా ఆవిష్కరణలో బుదవారం పాల్గొని నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం రాయపర్తి మండలం, బురహాన్ పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ గత కొద్ది కాలం క్రితం మరణించగా, కుటుంబ సభ్యులు ఏర్పర్చిన స్మారక విగ్రహన్నీ ఆవిష్కరణలో పాల్గొన్న స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు ఎల్లా రెడ్డి, బురహాన్ పల్లి తాత్కాలిక అధ్యక్షులు ఇంతలా వీరారెడ్డి, మండల పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి





**-జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

బచ్చన్నపేట అక్టోబర్ 09( ప్రజాజ్యోతి ):

కోర్ట్ కేసులన్నీ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ బచ్చన్నపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఆవరణను పరిశీలిస్తూ కార్యాలయాన్ని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం కోర్ట్ పరిధిలోని వివిధ కేసులను,ధరణి స్లాట్ బుకింగ్ ల వివరాలను అడిగితెలుసుకున్నారు.కోర్ట్ కేసులను పరిశీలిస్తూ లోకాయుక్త,భూసంబంధిత కేసుల వివరాలను,భూ సర్వేలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న కేసులపై కలెక్టర్ ఒక్కొక్క కేసును క్షుణ్ణంగా పరిశీలిస్తూ పలు సూచనలు, సలహాలు ఇస్తూ త్వరితగ తిన ముగించాలన్నారు. ధరణి స్లాట్ లను పెండింగ్ లో ఉంచరాదని, వేగవంతంగా పరిష్కరించాలన్నారు.అనంతరం జనగామ మండలం ఓబుల కేశవాపూర్ గ్రామం లోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.హాస్పిటల్ నిర్వహణ తీరును పరిశీలించారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది పేషంట్లకు అందుబాటులో ఉండాలన్నారు. పేషంట్లు ఎక్కువగా ఏయే ప్రాంతాలనుండి వస్తున్నారని అడిగారు. ఈ గ్రామంలో ఉన్నవారే ఎక్కువగా వైద్య సేవలు పొందుతున్నారని, పెంబర్తి, పెద్దపాడు, సిద్దంకి గ్రామాల నుండి కూడా పేషంట్లు వస్తుంటారని వైద్య సిబ్బంది కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా ఓ.పి.రిజిస్టర్ ను పరిశీలిస్తూ ఓ.పి పెంచాలన్నారు. పేషంట్ల వివరాలు పరిశీలిస్తూ పేషంట్ల పేర్లను, సెల్ నెంబర్ వంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.అనంతరం జనగామ ఆర్డీఓ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. కోర్ట్ కేసులపై సమీక్షిస్తూ కోర్ట్ పరిధిలోని లోకాయుక్త, భూసమస్యలు, భూ సర్వేలపై ఉన్న అన్ని కోర్ట్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కొమరయ్య, తహశీల్దార్ మహిపాల్ రెడ్డి, ఉప తహశీల్దార్ ఫణి కిషోర్, రెవెన్యూ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకన్న ఆశీస్సులు వల్లే నేను ఎమ్మెల్యేను అయ్యాను

**-శ్రీనివాసునీ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**

రాయపర్తి మండలం అక్టోబర్ 9 ప్రజా జ్యోతి :



వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం, బాలాజీ తండా (ఊకల్ )గ్రామంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసునీ కళ్యాణ మహోత్సవం బుదవారం వేద పండితుల మంత్రోత్సరణాల మధ్య కన్నుల పండుగగా జరిగినా వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నీ, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటేశ్వరుడి ఆశీస్సుల వల్లే గెలిచానని,ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు నియోజకవర్గ ప్రజలందరు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే వెంట బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మరియు మండల ముఖ్య నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్థావరాలపై మెరుపు దాడులు

**-ఎస్పీ అదేశీలతో రంగంలో దిగిన పోలీసు ఎక్సైజ్ శాఖ**

భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి) :




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో జిల్లాలో గుడుంబా స్థావరాలపై పోలీసు, ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఏక కాలంలో బుధవారం రోజున 2320 లీటర్ల బెల్లం పానకం ధ్వంసంతో పాటు,124 లీటర్ల గుడుంబా పట్టుబడిందిని గుడుంబా తయారికి ఉపయోగించే వివిధ పాత్రలను స్వాధీనం చేసుకొని, 13 కేసులు నమోదు చేసి 18 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. ఎస్పీ ఆదేశాలతో డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ పోలీసు శాఖ అధికారులు మాట్లాడుతూ అక్రమంగా గుడుంబా తయారు చేసినా, అమ్మినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా వల్ల అనేక నష్టాలున్నాయని, గుడుంబా వల్ల అనారోగ్యం సంభవించడంతో పాటు, ప్రాణాలు పోయే అవకాశం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో చిట్యాల, భూపాలపల్లి, కాటారం సిఐలు మల్లేష్, నరేష్ కుమార్, ఎక్సైజ్ అధికారులు, రమ్యా రెడ్డి, రాజ సమ్మయ్య కిష్టయ్య, షేక్ రబ్బానీ, పోలీసు , ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కారణ జన్ముడు కాన్షీరామ్..



- రాజ్యాధికారం అంతిమ లక్ష్యం.
- 18 వ వర్ధంతి సందర్భంగా దళిత నాయకుల ఘన నివాళులు.



**వెంకటాపురం అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం అనేక సంవత్సరాలుగా మానవ హక్కులకు దూరంగా ఉంచబడిన పీడిత జనులను విముక్తి చేయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితం చివరి వరకు కృషి చేస్తే,ఆయన వారసత్వాన్ని అందుపుచ్చుకొని మరణించేవరకు పోరాడిన గొప్ప యోధుడు.పీడిత వర్గాలను పాలకులుగా చూడాలనుకున్న అంబేద్కర్ కలలను నిజం చేసిన కాన్షిరామ్18 వర్ధంతి సందర్భంగా బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో దళిత సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..భారతదేశంలో అనాదిగా చోటుచేసుకున్న సాంఘికఅసమానతలు, అంటరానితనం, కులపీడన, మాతఘర్షణలు, శూద్ర, అతిసూద్రుల పేరున అణచివేత, పేదరికంలో ప్రజలు హింసించబడుతున్న వేళ అనేక వివక్షలకు దారి తీసిన నేపథ్యంలో బానిస విముక్తి నుంచి,అక్షరాస్యత వైపు నడిపిన మహాత్మ జ్యోతిరావు పూలే, చత్రపతి సాహు మహారాజ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, నారాయణ గురు,పెరియార్ లాంటి ఉద్యమకారులందరో చేసిన ఉద్యమాల వల్ల చారిత్రాత్మక మార్పులకు దారితీసింది అని అన్నారు.బహుజన మహాత్ముల బాటలో నడిచిన మరో మహానుభావుడు భారతదేశ చరిత్రలో మరో చారిత్రక మలుపు తిప్పిన గొప్ప నాయకులు మాన్యశ్రీ కాన్షిరామ్ అని తెలిపారు. బహుజన లోకం ఒకటైతే రాజ్యాధికారం అని వార్యమని 1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను,కలలను నిజం చేయడం కోసం బహుజన సమాజ్ పార్టీని స్థాపించి ఒక ఓటు-ఒక నోటు అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రసారం చేశాడని అన్నారు.కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్టాడని,మనం 85% ఉండగా,15% మీద ఎందుకు ఆధారపడతావు నీ కాళ్ళ మీద నీవే పార్లమెంటుకు,అసెంబ్లీకి నడువు అంటూ బహుజనులను చైతన్యవంతం చేశాడని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల కోసం జీవితాంతం పోరాటం చేసి మాయావతి అనే ఒక మహిళను దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ లో ముఖ్యమంత్రిని చేసిన ఘనత ఆయనకే దక్కిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దళిత సంఘాల నాయకులు వారి స్వలాభం కోసం కాకుండా దళిత జాతి ప్రయోజనాల కోసం అందరూ కలిసికట్టుగా మహనీయులు చూపించిన మార్గాన్ని అనుసరించి రాజ్యాధికారం సాధించే దిశగా ప్రయాణం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో కొడారి. ధీరన్, తిప్పనపల్లి. రాంబాబు,వంకాయల.వెంకటేశ్వర్లు,చెన్నం.గోపి,చిట్యాల.చక్రి,యాసం. రమేష్, తోకల. అంజి, చిట్యాల. సాగర్, వేల్పుల. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అవతారంలో శ్రీ భద్రకాళి అమ్మవారు

**భీమదేవరపల్లి అక్టోబర్ 09 ప్రజా జ్యోతి:**

భద్రకాళీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ భద్రకాళి అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అవతారం లో భక్తులకు దర్శనమిచ్చారు. చతుష్షష్టి సహిత లలితా సహస్రనామార్చన, చండీ హవనం కుంకుమార్చన నిర్వహించారు. అర్చకులు మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 10 న శ్రీ దుర్గా దేవి, 11 న శ్రీ మహిషాసుర మర్దిని దేవి, 12 న శ్రీ రాజరాజే శ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలని కోరారు. ములకనూరు గ్రామంలోని వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఆడపడుచులు చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఉపవాస దీక్షతో ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పూజలో కూర్చున్న ఆడపడుచులు తమ అభిప్రాయం తెలపడం జరిగింది. కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగేలా వివేకానంద యూత్ సభ్యులు దగ్గరుండి చూసుకున్నారు. ముల్కనూర్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తకొండ దేవస్థానంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకులు కే రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, రమేష్ ,వీరభద్రయ్య, వినయ్ శర్మ, సందీప్,శరత్ చంద్ర, శివకుమార్, శ్రవణ్, సిబ్బంది రవీందర్ శ్రీధర్ , రాజు, బిక్షపతి భక్తులు పాల్గొన్నారు.యూత్ అధ్యక్షులు బైరి రాంబాబు మాట్లాడుతూ ప్రతిరోజు దుర్గాదేవి కి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తాము ప్రతి ఏడాది దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ





కార్యక్రమంలో బైరి సదానందం, శ్రీలత, బైరి రాంబాబు, మాధవి, ఉడుత శ్రీనాథ్, జ్యోతి, విజయ్, చైతన్య,శ్రీను,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి మండలం అక్టోబర్ 9 ప్రజా జ్యోతి :**

రాయపర్తి మండల కేంద్రంలో ప్రముఖ వ్యాపార వేత్త అల్లాడి సతీష్ తండ్రి అల్లాడి చంద్రమౌళి బుదవారం అనారోగ్యంతో మరణించగా, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన బి.అర్.ఏస్. పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బండారి సదానందం , లింగమూర్తి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో దుర్గామాతను దర్శించుకున్న...జంగిటి విద్యానాథ్



**బచ్చన్నపేట అక్టోబర్ 09(ప్రజాజ్యోతి):**

బచ్చన్నపేట మండల కేంద్రంలోని జిల్లా ప్రాథమిక పాఠశాల ముందు నెలకొల్పినటువంటి దుర్గామాతను బుధవారము కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా సీనియర్ నాయకులు జంగిడి విద్యనాథ్ తోపాటు పడమటి కేశవపూర్ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్. నల్లగోని బాలకిషన్ గౌడ్.గుర్రపు బాలరాజు.మల్యాల అఖిల్ మాల.నిమ్మ కరుణాకర్ రెడ్డి. జ్యోతి భాస్కర్. నరసింగ శివకుమార్. కంటెం కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## సరస్వతి అవతారంలో అమ్మవారు.


- దర్శనం చేసుకుని పులకించిన భక్తజనం.

**వెంకటాపురం అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :**



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని వేప చెట్టు సెంటర్ నందు వెంకటాపురం, వాజేడు మండలాల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.బుధవారం ఏడవ రోజు అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి సన్నిధిలో పెన్నులు, పుస్తకాలతో పూజలు చేసి పిల్లలకు పంపిణీ చేశారు. ఆరవైశ్య మహిళలు తమ ఇంటి వద్ద నుంచి 55 రకాల ప్రసాదాలను చేసుకుని వచ్చి పూజలో పాల్గొని అమ్మవారికి సమర్పించారు.ఇట్టి ప్రసాదాలను భక్తులందరికీ పంచిపెట్టి భక్తి పర్యవశంలో మునిగిపోయారు.ఈ కార్యక్రమంలో పురోహితులు కొండూరు. శ్రీనివాస శర్మ, ఆలయ కమిటీ సభ్యులు వేల్పూరి. లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య సంఘం మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ సోదా ..



**ఆత్మకూరు, అక్టోబర్ 09, (ప్రజా జ్యోతి):**

ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ నూతన పాలక మండలి సభ్యులకు పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం గూడెప్పాడ్ లోని మార్కెట్టు యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం అనంతరం మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి, అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, పంచగిరి జయమ్మ హరిప్రసాద్, ఏకు రాజు లతో కలిసి శాలువతో సత్కరించి, పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నూతన పాలక వర్గం సభ్యులు సమన్వయంతో పని చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. మార్కెట్టులో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసి మార్కెట్టు అభివృద్ధికి దోహద పడాలన్నారు.

## మౌంట్ పతల్సు పర్వతాన్ని అధిరోహించిన కొత్తగూడ వాసి



**కొత్తగూడ అక్టోబర్ 09(ప్రజాజ్యోతి):**

హిమాచల్ ప్రదేశ్ మనాలి లోని 14600 అడుగులు (4250 మీటర్స్ ) కలిగిన మౌంట్ పతల్సు పర్వతాన్ని లెంకల మహిపాల్ రెడ్డి(ఇంటర్నేషనల్ మౌంటనీర్ , గిన్నిస్ వరల్డ్ రికార్డు హోల్డర్ , ఫిసికల్ డైరెక్టర్ ),దీకొండ శివరామకృష్ణ ( కోచ్ )ఆధ్వర్యంలో శ్రీ చైతన్య డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమి నుండి మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లక్ష్మీ పురం గ్రామానికి చెందిన శాగంటి బాలాజీ విద్యార్థి ఫర్ లైఫ్ సే నో టూ డ్రగ్స్ అనే థీమ్ తో పర్వతాన్ని అధిరోహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాకంగా చేపట్టిన సే నో టూ డ్రగ్స్ అనే నినాదాన్ని ఎంతో మంది యువతకు మాదాక ద్రావ్యాల పట్ల అవగాహన అందించే దిశగా పర్వతాన్ని అధిరోహించడం జరిగింది. పర్వతారోహనకు దాదాపు 12 గంటల సమయం పట్టింది. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత శ్రీ ముద్దసాని రమేష్ రెడ్డి, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల డీన్ జగన్ మోహన్ రెడ్డి, డిఫెన్స్ స్పోర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి హర్షం వ్యకం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు లేవు.. కష్ట పడ్డ వారికే పదవులు







- ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్టు కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం
- పాల్గొన్న వర్ధన్నపేట, పరకాల ఎమ్మెల్యేలు
- నియోజక వర్గానికి ఐదు వేల ఇండ్లు మంజూరు

**ఆత్మకూరు, అక్టోబర్ 09, (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని, అందరిదీ ఒకటే గ్రూప్ అదే కాంగ్రెస్ పార్టీ గ్రూప్ అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. పార్టీ కోసం కష్ట పడిన వారికే పదవులు దక్కుతాయని ప్రకాష్ రెడ్డి చెప్పారు. బుధవారం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా మార్కెటింగ్ అధికారిని అనురాధ, ఆత్మకూరు, పరకాల సెక్రెటరీ సురేఖ, జీవన్ కుమార్ లు ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు దామెర ప్రతిమ క్యాన్సర్ హాస్పటల్ నుండి గుడెప్పాడ్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం దరిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు పథకాలు అందేలా చేయటమే ముఖ్య ఉద్దేశమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుటుంబ సభ్యులకు పదవులు కట్టబెట్టిన సంప్రదాయం కాంగ్రెస్ ప్రభుత్వంలో లేదన్నారు. కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకుల అవినీతిని ఎండగట్టాలని పిలుపునిచ్చారు.రీ డిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు లో బీఆర్ఎస్ నాయకులు వేల కోట్లు దోచుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామన్నారు. స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఎన్ని కష్టాలు వచ్చిన ఎదుర్కొంటు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు. త్వరలోనే పరకాల నియోజక వర్గానికి ఐదు వేల ఇండ్లు మంజూరి అవుతున్నాయని తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండా నిరుపేద అర్హులైన వారికి ముందు అవకాశం ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండేది మార్కెట్ కమిటీ చైర్మన్ పదవని, మార్కెట్ కమిటీ రైతులకు మేలు చేయాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గం అధికారులు,రైతులతో సమన్వయంగా ముందుకు సాగి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పాలకమండలి విజయవంతంగా సేవలందించి రైతుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి త్వరలోనే వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి పాలకమండలి నిస్వార్థంగా కృషిచేసి మార్కెట్ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని తెలిపారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ఆత్మకూరు వ్యవసాయ కమిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని, ఏ విధంగా అభివృద్ధి చేయాలి, ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం అభివృద్ధి చేసుకుందామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల లోపు ఉన్న రుణమాఫీని అమలుచేసి తీరుతామని, బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. నూతన మార్కెట్ పాలకవర్గ సభ్యులు రైతుల కోసం కృషి చేయాలని, ప్రభుత్వం నుండి మార్కెట్ కమిటీకి నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదన్నారు. రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, రైతు బీమా, రైతు భరోసా, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన వారందరూ ఒకే కార్డు ద్వారా సేవలు పొందడానికి వీలుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ వారికి ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రైతుకి రైతు రుణమాఫీ చేస్తామని, అర్హులైన ప్రతి పేదలకి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ తహసీల్దార్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మినేని రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, దామెర అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, ఆత్మకూరు మాజి సర్పంచి పర్వతగిరి రాజు, సీనియర్ నాయకులు పరికిరాల వాసు, అలువాల రవి, సదిరం పోచయ్య వివిధ గ్రామాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ నాయకుల భూములకు ప్రజల సొమ్ముతో బిటి రోడ్డు ..**

చంద్రగిరి గుట్టల్లో లావుని పట్టాలని, అసైన్డ్ భూములని పట్టాదారులను భయభ్రాంతులకు గురి చేసి బిఆర్ఎస్ నాయకులు వంద ఎకరాలు కొనుగోలు చేసి ప్రజల సొమ్ముతో బిటి రోడ్డు వేశారని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో చంద్ర శేఖర్ రావు కుటుంబం నుండి మొదలుకొని నియోజక వర్గాలు, మండలాల నాయకుల వరకు బీఆర్ఎస్ హయాంలో దోచుకొని రాష్ట్రం అవినీతి మయం చేశారన్నారు. ఇలాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీని, ముఖ్య మంత్రిని ఉద్దేశించి దుర్భాషలాడుతున్నారన్నారు. గ్రామాల్లో రచ్చ బండల వద్ద బిఆర్ఎస్ నాయకుల అవినీతిని ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## విజయవాడ కనకదుర్గ దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

**నర్సంపేట:ప్రజాజ్యోతి :**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.ఈ సందర్భంగా ఆలయంలో ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాం నారాయణ రెడ్డి,కలిసి కొద్దిసేపు ఉమ్మడి రాష్ట్రంలోని స్మృతులను గుర్తు చేసుకున్నారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ఆశీర్వచనం అందించారు.



# మండల క్యాడర్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి నాయక్

**నరసింహుల పేట అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి) :**

నరసింహులపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ మిరియాల వెంకన్న గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో బుధవారం నరసింహుల పేట మండల కేంద్రంలో మిర్యాల వెంకన్న ఇంటికి వచ్చి వెంకన్న ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డిఎస్ రెడ్యా నాయక్ అలాగే మరో మాజీ దేవాదాయ చైర్మన్ బొల్లం రమేష్ కు ఇటీవల చేయి విరగడంతో బలం రమేష్ ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. మండల కేంద్రంలోని రైతు సమన్వయ ప్రతినిధుల అయినా అలవాల నవీన్ తో కలిసి వ్యవసాయం పంటలు వాటి వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ తో కలిసి టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బండ బిక్షం రెడ్డి కొత్త రవీందర్ రెడ్డి నరసింహారెడ్డి కర్ల నాగన్న నరేష్ జగదీశ్వర్ రామకృష్ణ బండి రమేష్ మదర్ రామస్వామి మల్లికార్జున్ లక్పతి నాయక్ నరసింహ నాయక్ లు పాల్గొన్నారు.







# మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి





**-వంద శాతం పన్నులు వసూలు చేయాలి**

**-ఎల్ఆర్ఎస్,దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి**

**-ఏబిసి, సెంటర్ కార్యకలాపాలు నిర్వహించాలి**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 09(ప్రజాజ్యోతి) :**

బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని పురపాలక సంఘాల పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపల్ పరిధిలలో జరుగుతున్న, అంతర్గత అభివృద్ధి పనులు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, డివైడర్స్, మున్సిపల్ కార్యాలయ భవనాలు, తదితర పనులు వెంటనే పూర్తి చేయాలని, ఏబిసి సెంటర్ పరిధిలలో క్లినిక్లను నిర్వహించాలని, ఎల్ ఆర్ ఎస్, ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల ను మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, రెవెన్యూ, ప్రత్యేక బృందాలు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేయాలని సూచించారు, ఇంటి పన్ను, ట్రెండ్ లైసెన్స్ , వాణిజ్యపు పన్ను, తదితర మార్గాల ద్వారా వచ్చే పన్నులను వంద శాతం వసూలు చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల సిబ్బందికి తెలిపారు,ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ మున్సిపల్ కమిషనర్లు శాంతి కుమార్, రవీందర్, నరేష్ రెడ్డి, వెంకటస్వామి, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డిఈ ఉపేందర్, డిటిపిసి సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

**- బోడ రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**మరిపెడ,అక్టోబర్09 (ప్రజా జ్యోతి) :**

మరిపెడ మున్సిపాలిటీ శ్రీ దుర్గా దేవి నవరాత్రి, బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా బుధవారం శ్రీ దుర్గా దేవి మండపంలో బోడ కవిత రమేష్ నాయక్ బానోత్ బుజ్జి కాలు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమని ప్రారంభించారు.ఈ సందర్భంగా బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ.. అన్ని అన్నదానాల్లో అన్నదానం గొప్పదన్నారు ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆకలి తీర్చడం గొప్ప పుణ్య కార్యక్రమం అన్నారు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని తెలిపారు మరిపెడ, మాకులతండ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,పంటలు మంచిగా పండాలని ఆటంకాలు విఘ్నాలు తొలగిపోయి ప్రతి ఇంట సుఖ సంతోషాలు నిండేలా శ్రీ దుర్గా దేవి దీవెనలు లభించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా దేవి కమిటీ గంట్ల మహిపాల్ రెడ్డి,గంధసిరి లింగమూర్తి,ఉప్పల సతీష్,రేఖ రమేష్,గంధం వీరన్న,గంధ సిరి శేఖర్,గంధసిరి మహేష్,వనపర్తి హరీష్,మచ్చర్ల ఉపేందర్,ఇస్లావత్ పందు,ఇస్లావత్ సుమన్,ఘటోత్ కుమార్,అలువాల యుగేందర్ మరియు భక్తులు పాల్గొన్నారు.





# వరంగల్ ఖమ్మం హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

**-ట్రాక్టర్ ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు**



**వర్ధన్నపేట అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి ):**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్ర్యాల శివారు పెట్రోల్ బంక్ వద్ద ఆర్.టి.సి బస్ ట్రాక్టర్ ను ఢీ కొట్టడంతో టాక్టర్ మూడు ముక్కలు అయ్యింది. ఈ ప్రమాదంలో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కు సుంకరి శ్రీను కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రయాణ సమయంలో ఆర్టీసీ బస్ లో ప్రయాణిస్తున్న 30 మంది ప్రయాణికులు కొద్దిపాటి గాయాలతో బయటపడ్డారు. బస్సు డ్రైవర్ కు కూడా తీవ్ర గాయాలు అయ్యాయి ప్రమాదవశాత్తు తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం వారిని ఆసుపత్రికి తరలించారు...

# ఒకేసారి తల్లి కొడుకు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు



**భీమదేవరపల్లి అక్టోబర్ 9. ప్రజాజ్యోతి :**

తల్లి కొడుకు ఒకేరోజు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన చిదురాల.లక్ష్మణ్ భార్య,కొడుకు. ఏమి లేని నిరుపేద కుటుంబం... లక్ష్మణ్ సుతారి పనికి,భార్య కూలీ పనికి పోయి జీవనం సాగించేవారు.రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం వారిది. తల్లి భాగ్య కు 3 సంవత్సరాల క్రితం నడుము పడిపోయి మంచం పడితే, కొడుకు సాయికిరణ్ ఒక సంవత్సరం నుండి క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్నాడు.ఈ క్రమంలోనే వారి ఇంటి అవసరాలకు,వైద్యానికి డబ్బులు లేక చాలా ఇబ్బంది పడ్డ ఆ తల్లి కొడుకులు ఒక్క రోజే, 2 గంటల వ్యవధిలోనే చనిపోవడం చాలా బాధాకరం.ఆ డెడ్ బాడీలను దహనం చేసేందుకు సైతం వారిదగ్గర డబ్బులు లేక ఇబ్బందులు పడుతుండడంతో గ్రామస్తులు ఆర్థిక సహాయం అందజేసి దాన సంస్కారాలు నిర్వహించారు. ఈ కుటుంబానికి గ్రామసభ్యులు గానీ, గ్రామ పెద్దలు ఎవరైనా గానీ మీకు తోచిన సహాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోగలరని గ్రామస్తులు కోరారు. మానవసేవయే మాధవ సేవ... నిరుపేద, కడు పేదరికంలో ఉన్న కుటుంబానికి సహాయం చేయండి.

## దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేసిన ఎస్.ఆర్.ఆర్ .అధినేత శ్రీనివాస్ రెడ్డి.



**రాయపర్తి మండలం అక్టోబర్ 9 ప్రజా జ్యోతి :**
మండలంలోని తిరుమలాయ పెల్లి గన్నరం గ్రామాలలోని దుర్గాదేవి మండపాల వద్ద ఎస్ఆర్ఆర్ అదినేత శ్రీనివాస్ రెడ్డి బుధవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బుధవారం అలంకరించిన సరస్వతీదేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేదమంత్రోచ్చారణల మధ్య భక్తి పరవశంతో ప్రజలు అయిపోయారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా తన పని చేస్తున్నారని దీనిలో ఎలాంటి రాజకీయ రాబల్యం ఉండగానే తన సొంత ఆదాయం ఉండే ఖర్చు చేస్తున్నట్లు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు యువకులు వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ముద్దేరా బోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బీజేపీ పార్టీని బలోపేతం చేయాలి

**- నాగయ్యపల్లి గ్రామంలో బిజెపి జెండా గద్దె ఏర్పాటు**



**ఆత్మకూరు, అక్టోబర్ 09, (ప్రజా జ్యోతి):**
నియోజక వర్గంలోని గ్రామాల్లో బీజేపీ పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం ఆత్మకూరు మండలం నాగయ్యపల్లి గ్రామంలో బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి తో కలిసి నూతన జెండా గద్దె, జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జెండా ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ .. నాగయ్యపల్లి గ్రామంలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని గ్రామ బిజెపి కార్యకర్తలను కోరారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో నాగయ్యపల్లి గ్రామంలో కాషాయ జెండా ఎగరవేయాలని అందు కోసం గ్రామ కార్యకర్తలు కంకణ బద్ధులై పని చేయాలని సూచించారు. మండలంలోని ప్రతి బూతులో 200 సభ్యత్వాలకు తగ్గకుండా చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, మండల అధ్యక్షులు బలవంతుల రాజు, మండల ప్రధాన కార్యదర్శులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, బయ్య పైడి, ఓబిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, ఆర్.టి.ఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఎదులపురం శ్రావణ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, నాగయ్యపల్లి బూత్ అధ్యక్షులు పోగుల యాదగిరి, మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు, పూజారి రవి, మండల కార్యదర్శులు రవ్వ శివప్రసాద్, నన్నేబోయిన రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, వేముల సురేష్, కొన్నే రాజేందర్, కొన్నే రాజు, ఆవుల వెంకన్న, కోరుకొప్పుల ప్రశాంత్, యాద కుమార్, మోరే రాజేశ్వరరావు, వజ్ర రవికుమార్, బోరిగం వీరన్న, కోరుకొప్పుల సురేష్, నాగయ్య పల్లె బిజెపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పుకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు

**-ఎంఆర్పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ**

**-వరంగల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నల్లజెండాల ప్రజాప్రదర్శన ర్యాలీ విజయవంతం**




**సంగెం,అక్టోబర్09(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిరసన ర్యాలీనీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఏమార్పియాస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు దళితరత్న కళ్ళపెల్లి ప్రణయ్ దీప్,బిర్రు మహేందర్ మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు,కందికట్ల విజయ్ మాదిగ,రాష్ట్ర నాయకులు,తడుగుల విజయ్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ..సుప్రీంకోర్టుకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆగస్టు 1 వ తేదీన ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుకు సీఎం రేవంత్ రెడ్డి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు చెప్పింది ఆ తీర్పు వెలువడిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని అందరికన్నా ముందు తీర్పు ను స్వాగతించారు నేడు దానికి విరుద్ధంగా డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారు. వర్గీకరణ విషయములో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నాం. చట్టసభల్లో ఇచ్చిన మాటకి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని,సుప్రీంకోర్టు తీర్పు అనంతరం పంజాబ్,తమిళనాడు ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో కమిటీ వేసి అనంతరం అమలు చేస్తామని రేవంత్ చెప్పారు ఇప్పటివరకు ఈ విషయంపై ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదు మాదిగ సమాజానికి చెప్పాల్సి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై వ్యతిరేకంగా అంబేద్కర్ సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నల్ల జెండాలతో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోకి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ,ఏమార్పియాస్ రాష్ట్ర నాయకులు గోలి సుధాకర్ మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి కోట రాజు మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు బోయిని నారాయణ జాంబవ్ కోట రాజు మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల పూర్ణయ్య మాదిగ,ఇసంపెల్లి రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొలకనూరు నిరంజన్ మాదిగ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాదిగ,రాయపర్తి మండల నాయకులు కుమార్ మాదిగ,నాయకులు మామిడాల మురళీ మోహన్,కట్ల అశోక్ బిర్రు భిక్షపతి,మామిడాల ప్రభాకర్,మామిడాల ప్రవీణ్ కుమార్,మామిడాల రవీందర్,కోడూరి వేణు చిర్ర బాబు,కట్ల రాము,మామిడాల రమేష్,తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ఆరోగ్య విషయంలో యాది మరిచిన అధికారులు

**- వెంకంపాహాడ్ గ్రామం లో పరిశుభ్రత శూన్యం**

**- దోమల వ్యాప్తితో ప్రజలకు ఇబ్బందులు**

**- స్పెషల్ ఆఫీసర్ లను నియమించిన ఫలితం శూన్యం**



**మరిపెడ,అక్టోబర్09(ప్రజా జ్యోతి) :**
మరిపెడ మండలం వెంకంపాహాడ్ గ్రామం లో వీధిలైట్లు లేక 3 నెలలుగా ఇబ్బందులు పడుతున్నారు . చీకట్లో ఇంటి నుండి బయట కు అడుగు వేయాలి అంటే బయంగా ఉంది అన్ని అసలే వర్షాకాలం పాములు తెల్లు ఎక్కడ వచ్చి కరుస్తాయో అన్ని గ్రామస్తులు భయబ్రాంతులకు గురి అవుతున్నారు. గ్రామం లో ఎలాంటి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడంలేదు గ్రామం లో ఎస్సీ కాలని లో గ్రామ పంచాయితీ ట్రాక్టర్ లోని చేత గత 20 రోజులు గా చెత్త అలానే నిలువ ఉండడం తో అదులో నుండి గాలికి వచ్చే మురుగుడు వాసనకు ఇంట్లో కీ చేరుతుంది . ఆ వాసనకు అన్నం తిన్నలేకపోతునం అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ట్రాక్టర్ లో ఉన్న చేత వల్ల దోమలు చేరి ఆరోగ్యానికి హాని కలగజేస్తున్నయి. అలానే మురికి సైడు కాలువలు పూడిక తీయక అందులో మట్టి చేరి మురికి నీరు ఎక్కడిఅక్కడే ఆగి ఆ ప్రదేశాలలో దోమలు ఎక్కువగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఎక్కువగా ఈ వర్షాకాలం సమయంలో దోమలు ఎక్కువగా వ్యాప్తి చెంది టైఫాయిడ్ మలేరియా లాంటి సీజనల్ జ్వరాలు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉంది. సర్పంచుల పదవీకాలం ముగియకముందైన అప్పుడప్పుడు బ్లీచింగ్ పౌడర్ గాని దోమల నివారణకు స్ప్రేలు గాని చేసేవారు. సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపు నెలలు గడుస్తున్న గ్రామం లో ఇప్పటివరకు ఎటువంటి బ్లీచింగ్ పౌడర్లు గాని దోమలు నివారించడానికి ఎలాంటి మందులు గాని స్ప్రే చేయలేదని తమ బాధ్యతలు చేపట్టిన స్పెషల్ ఆఫీసర్ మరియు గ్రామపంచాయతీ అధికారులు ఎవరు కనీసం పట్టించుకున్న దాఖలు లేవని గ్రామం లో చెప్పుకోవచ్చే అధికారులే ప్రజల ఆరోగ్యాలను పట్టించుకునే పరిస్థితి లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామాలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి వీధిలైట్లు పెట్టించాలి అని ప్రజలకు అనారోగ్యల భారిన పడకుండా కాపాడాలని కోరుకుంటున్నారు.

## నీరు పేద కుటుంబంలో వెలిగిన దీపం సీత గౌతమి

**మరిపెడ,అక్టోబర్09 (ప్రజా జ్యోతి) :**



మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సీత వెంకన్న వెంకటమ్మల ప్రథమ పుత్రిక సీత గౌతమి కి ప్రభుత్వఉపాధ్యాయురాలుగా ఉద్యోగం రావడంతో ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. బుధవారం తానంచర్ల గ్రామంలో ఆమెను వారి కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమెకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ కొలువు కోసం ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 2024 డీఎస్సీ ఫలితాలలో గౌతమికి అవకాశం లభించడం అభినందనీయం. కాగా గౌతమి బాల్య విద్యాభ్యాసం తానంచెర్లలో ఐదవ తరగతి వరకు కొనసాగింది,6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో కొనసాగింది. ఉన్నతమైన విద్య ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ బీఈడీ కళాశాల పూర్తి చేసింది, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2024 డీఎస్సీలో గౌతమికి ఎస్జిటి టీచర్ పోస్టు దక్కడం విశేషం. ఈ సందర్భంగా జిన్నా లచ్చయ్య,జిన్న మాధవి లు గౌతమికి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

# సేఫ్టీ మోకుల కోసం నిధులు మంజూరు పై మోకుదెబ్బ హర్షం

**నర్సంపేట:ప్రజాజ్యోతి :**



గీత కార్మికులకు ఇచ్చే కాటమయ్య రక్షణ కవచం కోసం బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం తాడీ టాప్పర్స్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు 34 కోట్ల నిధులు మంజూరు చేయడం హర్షనీయమని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట మండలం కమలాపురం గ్రామంలో పూజారి సారంగం గౌడ్ ఇటీవల తాటి చెట్టు ఎక్కి ప్రమాద వషాత్తు కింద పడటం జరిగింది.విషయం తెలిసిన మోకుదెబ్బ రమేష్ గౌడ్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సారంగం గౌడ్ ను బుధవారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నూతన కాటామయ్య రక్షణ కవచాలపై ప్రభుత్వ ట్రయినర్లచె శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. గీత కార్మికులు కల్లు తీయడానికి తాటి చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదాల బారిన పడటం జరుగుతుందని, అలా ప్రమాదాలు జరుగకుండా సేఫ్టీ మోకులు ఎలా వాడాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.తొలి దశలో 10 వేల మందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచమ్ పంపిణీ చేయాలని నిర్ణయించిందన్నారు.ఇప్పటి వరకు ఐదు వేల మంది గీత కార్మికులకు సేఫ్టీ మోకులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఒక్కక్కో కిట్ కు 13 వేలు ఖర్చవుతుందని, వీటిని గీత కార్మికులకు కంపెనీ ట్రయినార్లచె శిక్షణ ఇచ్చాకే ఉచితంగా పంపిణీ చేస్తారాన్నారు. బీసీ కార్పొరేషన్ కు మొదటి, రెండో క్వార్టర్ కు ఈ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రకటించారు. తాటి చెట్టు పై నుంచి పడి గాయపడిన సారంగం గౌడ్ కు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం నిధులు మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదిరిగా తాటి చెట్టు పై నుంచి పడి శాశ్వత వికలాంగులు, చనిపోయిన గీత కార్మికుల కు 10 లక్షలు, గాయపడిన వారికి 25 వేల రూపాయలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా మోకుదెబ్బ గౌరవ అధ్యక్షులు ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, జక్కి రాములు గౌడ్, బత్తిని అశోక్ గౌడ్, పూజారి రాజేష్ గౌడ్ తండ రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శిబిరంలో పేకాట.. ఆన్ లైన్ లో పేమెంట్...

**-అర్ధరాత్రి దాడి చేసిన పోలీసులు**
**-పేకాటరాయుళ్లను మందలించి వదిలేసిన ఎస్సై**
**-లక్షా యాభై వేలకు డీల్ కుదిరిందని ప్రచారం...**
**-బడా వ్యాపారులు కావడమే కారణమా..**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**



పేకాట రాయుళ్ల రూటు మారింది.పేకాట శిబిరాలను ఏర్పాటు చేసుకొని డబ్బులు దగ్గర ఉంచుకోకుండా ఆన్ లైన్ పేమెంట్ లతో లక్షల రూపాయలు పెడుతూ పేకాడుతున్నారు. మంగళవారం అర్ధరాత్రి పక్కా సమాచారం అందుకున్న పోలీసులు వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలో శిబిరంపై దాడి చేశారు. పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సమాచారం. అనంతరం వారిని మందలించి వదిలేసారని చెబుతున్నారు.కాగా లక్ష్మీదేవిపేటకు చెందిన ఓ బడా వ్యాపారితోపాటు నల్లగుంట గ్రామానికి చెందిన మరికొందరు ఈ పేకాట శిబిరంలో ఉండడంతో వారిని వదిలేసేందుకు రూ. 1 లక్షా 50వేలకు డీల్ కుదిరిందని గుసగుసలు వినిపిస్తున్నాయి.శిబిరంపై దాడి చేసిన సందర్భంలో అక్కడ డబ్బులు కూడా ఉన్నట్లు పోలీసులకు సమాచారం ఇచ్చిన వారు అంటున్నారు.రాత్రి సమయంలో పేకాట ఆడుతూ గట్టిగా మాట్లాడుతుండడంతో చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలిగి సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది. పేకాడుతూ దొరికితే చట్టంలో సామాన్యులకు ఒక న్యాయం,బడా వ్యాపారులకు మరో న్యాయం ఉంటుందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పేకాటరాయుళ్లను వదిలేయడంలో మతలబు ఏంటో తెలియాల్సి ఉంది. పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిగితే లక్ష్మీదేవిపేట, నల్లగుంట గ్రామాల్లో పేకాడే వారి పేరు స్థానికులే చెబుతారని వారిపై చర్యలు తీసుకుంటేనే మరికొందరు పేకాడకుండా జాగ్రత్త పడతారని అంటున్నారు.

# మద్యాన్ని మత్తు పదార్థాలు ( డ్రగ్స్) లని నిర్మూలించాల

**నర్సంపేట:ప్రజాజ్యోతి :**

ఎనిమిదవ రోజు బతుకమ్మ ఉత్సవాల్లో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , వంగల రాగసుధ పిలుపు బతుకమ్మ ఉత్సవాలలో యువతను చైతన్యపరిచే ప్లకార్డులు ప్రదర్శించిన మహిళలు సమాజంలో జరుగుతున్న సాంఘిక అసమానతలు రూపుమాపడం కోసం మహిళలు చైతన్యంతో పోరాడాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వంగల రాగసుధ పిలుపునిచ్చారు .బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా నర్సంపేట పట్టణంలోని కారల్ మార్క్స్ నగర్ లో మహిళలు జరుపుకుంటున్న బతుకమ్మ ఉత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి వెన్నుముకైనా యువత పాలకుల నిర్లక్ష్యంతో నిరుద్యోగ సమస్య పెను సవాలుగా మారి, కుల మతాల మూఢవిశ్వాసాలు, మత్తు పదార్థాలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల, విష సంస్కృతిలో యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యరహిత, మత్తు పదార్థరహిత దేశం,రాష్ట్రాలుగా చేస్తామని ప్రగల్బాలు పలుకుతూనే, వాటిని నిర్మూలించి యువకులను కాపాడడంలో విఫలం చెందుతున్నారని, మరోవైపు అరచేతిలో( సెల్ ఫోన్స్ లో ) అశ్లీలాన్ని చూస్తూ యువత పెడదోవ పడుతున్నారని, మహిళలపై దాడులు,అత్యాచార ఘటనలు పెరిగిపోవడానికి ప్రధాన కారణం అశ్లీల వీడియోలు విచ్చలవిడిగా ప్రసారం చేయడం వల్లనే అని, మద్యం వల్ల మహిళల తాళిబొట్లు తెగి ఒంటరి మహిళలుగా మిగులుతున్నారని, మహిళలే కుటుంబ భారాన్ని మోయాల్సిన పరిస్థితి అని, ఎంతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాల్సిన బతుకమ్మ పండుగను, పెరిగిన ధరల కారణంగా జరుపుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మహిళలు పడుతున్న ఇబ్బందులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసే విధంగా మద్యాన్ని నిషేధించి- మహిళల తాళిబొట్లు కాపాడాలని, అశ్లీల వెబ్ సైట్లను తొలగించాలని, మత్తు పదార్థాలను నిషేధించి- యువతను కాపాడాలని, డ్రగ్స్ రహిత తెలంగాణ కావాలని, ఫ్లా కార్డ్స్ ప్రదర్శిస్తూ బతకమ్మ ఆడారని,అశ్లీల ప్రసారాలకు వ్యతిరేకంగా , మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా మహిళలంతా చైతన్యవంతమై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా చొప్పరి పద్మ,బోళ్ల హరిత,జన్ను జమున, మైదం పద్మ,గణిపాక బిందు, మాలమ్మ,లక్ష్మి,గీత,నరసమ్మ,సాంబ,భవాని,రమ్య, సరస్వతి, కాలనీవాసుల పాల్గొన్నారు .

# బతుకమ్మలతో ఆడపడుచుల సందడి..



**వరంగల్,అక్టోబర్09(ప్రజాజ్యోతి):**

వరంగల్ జిల్లాలో బతుకమ్మ సంబురాలు వైభవంగా కొనసాగుతున్నాయి.బుధవారం రోజున బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకొన్నారు.తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ చేరి మహిళలు ఆడిపాడారు.అనంతరం శివారులోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. గ్రామాల్లోని చౌరస్తాలన్నీ పూలవనాలను తలపించగా.. ఆడపడుచులతో సందడిగా మారాయి.

# గుడుంబా పట్టుకున్న ఎస్ఐ




**టేకుమట్ల అక్టోబర్ 09 ప్రజాజ్యోతి న్యూస్ :**

జయశంకర్ జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు టేకుమట్ల ఎస్సై గొగికారి ప్రసాద్ పోలీస్ బృందం మరియు ఎక్సైజ్ పోలీస్ సిబ్బందితో కలిసి వెలిశాల గ్రామంలో ఆకస్మికంగా గుడుంబా దాడులు నిర్వహించగా అందే నరసమ్మ, అచ్చేలక్ష్మి వీరివద్ద ఐదులీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని పంచనామ నిర్వహించి కేసులు నమోదు చేసినారు. గుడుంబా పెట్టిన, అమ్మిన చట్టరిత్యా చర్యలు తీసుకుని కేసు నమోదు చేస్తామని ఎస్సై ప్రసాద్ హెచ్చరించారు. వారివెంట ఏఎస్ఐ ఇంతియాజ్, రమేష్, వెంకటేష్, పాలుగోన్నారు.

# బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి

**సంగెం,అక్టోబర్09(ప్రజాజ్యోతి):**



సంగెం మండలంలోని ప్రజలకు మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అన్నారు. ఇంటిల్లి పాదీ ఏకమై, ఊరువాడ ఒక్కచోట చేరి రంగురంగుల పూలను పేర్చి ఆడబిడ్డలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండుగని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే సంబురాలను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించడం మనందరికీ గర్వకారణమన్నారు.

## అవని వారధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంద విక్రమ్ కు సేవా అవార్డు ప్రధానం




**కేసముద్రం, అక్టోబర్ 09(ప్రజాజ్యోతి):**

అవని వారిది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా సేవ భావంతో సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించే వారికి దసరా పురస్కారం - 2024 ను ప్రధానం చేయడం జరిగింది. హైదరాబాదులోని శ్రీ త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మంద విక్రమ్ కు విద్యారంగ,సామాజిక రంగాలలో సమాజాభివృద్ధికి తన తోడ్పాటును అందిస్తున్న సందర్భంగా ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగిందనీ ట్రస్ట్ ఛైర్మన్ నర్సింగ్ గౌడ్ తెలిపారు. అనంతరం మంద విక్రమ్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని,ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రెసిడెంట్ పరమేశ్వరి,నిర్వాసితులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పరకాల నియోజకవర్గ ప్రజలందరికి బతుకమ్మ శుభాకాంక్షలు..డాక్టర్ పగడాల కాళిప్రసాద్

**సంగెం,అక్టోబర్09(ప్రజాజ్యోతి):**



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని బీజేపీ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పగడాల కాళిప్రసాద్ అన్నారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరికి బతుకమ్మ పండుగ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. అమావాస్య నుంచి తొమ్మిది రోజులు ఆడపడుచులు కలిసి ఆడే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. దేశంలోనే పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే పండుగ అన్నారు. అలాంటి సంస్కృతి తెలంగాణలో ఉందన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### -అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పతకాలు

### -కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు మట్టి బాలరాజు


**బచ్చన్నపేట అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):**



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల సీనియర్ నాయకులు మట్టి బాలరాజు అన్నారు. బుధవారం బచ్చన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు వాటి అమలుకు ప్రణాళికబద్ధంగా కృషి చేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవితాల్లో ఆర్థిక అభ్యున్నతి చేస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే నూతన రేషన్ కార్డులు అందించబోతున్నామని తెలిపారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల సంరక్షణ కోసమే ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో నరేంద్ర మోడీకి చిత్రపటానికి పాలాభిషేకం





**నర్సంపేట:ప్రజాజ్యోతి :**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ అజ్మీర సీతారాం నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి నాయకులతో కలిసి పాలాభిషేకం చేసిన కార్యక్రమంలో పాల్గొన్న. మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు,జాతీయ ఎస్టీ మోర్చా సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్,రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి,మాజీ ఎంపీ ఆరూరి రమేష్,వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్,రావు పద్మ, ఎర్రబెల్లి ప్రదీప్ రావు,డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, కాంటెస్టెంట్ అభ్యర్థి కంభపాటి పుల్లారావు,వరంగల్ జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ వీరన్న స్వరూపఅనంతరం వారు మాట్లాడుతూ. భారత ప్రధాని నరేంద్ర మోడీ బంజారాల సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు 900 కోట్ల రూపాయలతో నగరా పేరుతో మహారాష్ట్ర రాష్ట్రంలో పారాగావ్ లో మ్యూజియం స్థాపన చేశారు, అలాగే సంవత్సరాలుగా దాగి ఉన్న బంజారాల ఇతిహాసన్ని వెలికి తీసి బంజారాల ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పారనిఅన్నారు. ఈ కార్యక్రమములో వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు కార్యకర్తలు బంజారా సోదరిమణులు, సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి 108 రకాల ప్రీతిపాత్రమైనటువంటి నైవేద్యం

**నర్సంపేట:ప్రజాజ్యోతి :**



నర్సంపేట నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోగల పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమం శ్రీ మహా సరస్వతి దేవి మూలా నక్షత్రం రోజున సకలజనులు సౌభాగ్యంగా అష్టైశ్వర్యాలతోటి విద్య బుద్ధితో ఉద్యోగ సమృద్ధి పాడిపంటలతో సకలజనులు ఆనందంగా ఉండాలని చెప్పి ఆ అమ్మవారికి 108 రకాల ప్రీతిపాత్రమైనటువంటి నైవేద్యాలను వార్డులోని స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పోచమ్మతల్లి మహిళా ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే నివేదన చేయడం జరిగినది. అమ్మవారి విగ్రహ దాత కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం నియోజకవర్గం వార్డులోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో సుఖసంతోషాలతో వుండాలని కోరుకోవడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో వార్డులోని అమ్మవారి భక్తులు నాగిశెట్టి ప్రణీత ప్రవీణ్ దాసి స్వప్నగోపి రావిళ్ళ పద్మజా ప్రభాకర్ తాళ్లపల్లి కళ్యాణి మామిడాల యాదమ్మ మామిడాల కవిత బండి మాదవి అదర్ సందే రమాదేవి వలుస శారద కోలా పద్మ బిట్ల రమ్య శ్రీ వేముల సునిత పామునూరి స్వరుప రాళ్ళబండి సరోజన సూత్రపు సరిత రావుల స్వరుప ద్యాగల ప్రియంక దేశిని సంఘవి మమిడాల సరోజన ఇప్ప గణేష్ తది తరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశిస్సులు పొందడం జరిగినది.

# రాష్ట్ర ప్రభుత్వం పరంగా వచ్చే సంక్షేమ పథకాలలో జిల్లాలల్లో వివిధ పత్రికలు

### -ఛానెల్ లో పనిచేస్తున్న ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ లకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

**జనగామ అక్టోబర్ 09(ప్రజాజ్యోతి):-**



జనగామ జిల్లా అధ్యక్షులు ధరావత్ అశోక్ నాయక్ అన్నారు. రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు వెంకట్ నాయక్ అదేనుసారం బుదవారం జిల్లా కేంద్రంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అశోక్ నాయక్ మాట్లాడుతూ...జనగామ జిల్లాల్లో పని చేస్తున్న ట్రైబల్ జర్నలిస్ట్ లకు ప్రభుత్వం పరంగా వచ్చే అన్ని సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని,అక్రీడేషన్ లేని ట్రైబల్ జర్నలిస్టులకు అక్రీడేషన్ ఇవ్వాలని ట్రైబల్ జర్నలిస్టు ల వివరాలను జనగామ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీనివాస్ కి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు అశోక్ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు.

# కలెక్టరేట్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 09(ప్రజాజ్యోతి) :

బుధవారం సాయంత్రం కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు జరిగాయి, జిల్లా కేంద్రంలో ఉన్న అన్ని విభాగాల నుండి బతుకమ్మ ప్రతిమలు తీసుకువచ్చి బతుకమ్మ ,బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటం డ్యాన్స్ వేసారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని వాటిని అందరూ తప్పకుండా ఆచరించాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కలెక్టర్ కోరారు. ఉత్తమ బతుకమ్మ ప్రతిమలకు, బహుమతులు ప్రధానం చేశారు, మొదటి బహుమతి డి ఆర్ డి ఓ, రెండవ బహుమతి వైద్య ఆరోగ్యశాఖ, మూడవ బహుమతి మెప్మా, నాలుగో బహుమతి స్త్రీ సంక్షేమ శాఖ, ఐదో బహుమతి తెలంగాణ సంస్కృతిక సారధి, సమాచార శాఖ, రెవెన్యూ శాఖల కు బహుమతులు ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల జిల్లా అధికారులు, సిబ్బంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు..

# సద్దుల బతుకమ్మ పండుగ...నాటి వైభవమేది

- -కానరాని కానుకలు..అందని డబ్బులు
- -గత హయాంలో ఆడంబరంగా ఉత్సవాలు..
- -పది రోజుల ముందు నుంచే పండుగ సంబురం
- -నేడు కనీస ఏర్పాట్లు లేక డీలాపడుతున్న మహిళలు
- -సర్కారు పై అసంతృప్తిలో ఆడపడుచులు



సంగెం,అక్టోబర్09(ప్రజాజ్యోతి):

బతుకమ్మ,దసరా రాష్ట్రంలోనే పెద్ద పండుగలు.ప్రజలంతా ఒక్కచోట చేరి చేసుకునే వేడుకలు.నాటి ప్రభుత్వ హయాంలో ప్రతి పల్లె,పట్టణంలో పది రోజుల ముందునుంచే ఫెస్టివల్ సంబురం కనబడగా..నేటి ప్రభుత్వ హయాంలో ఆనాటి వైభవం కనబడడం లేదు.గ్రామ పంచాయతీలకు అరకొరగా విడుదల చేస్తున్న నిధులతో బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు చేయడం ఎలా..?అని అధికారులు సతమతమవుతున్నారు. ప్రభుత్వం ఏటా ఇచ్చే చీర కానుకను సైతం ప్రస్తుత ప్రభుత్వం ఎగ్గొట్టింది. ఇస్తామన్న రూ. 500 ఇవ్వక పోవడంతో మహిళలు నిరుత్సాహ పడుతున్నారు.సర్కారు తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు

# దసరా ఉత్సవాలను విజయవంతం చేయండి

- - 70 అడుగుల భారీ విగ్రహంతో రావణ వధకు ఏర్పాట్లు
- - జిల్లా ప్రముఖులకు ఆహ్వానం
- - ఉత్సవ కమిటీ అధ్యక్షులు సంజయ్ బాబు




వరంగల్ సిటీ, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):

నగరంలోని ఉర్సు గుట్ట రంగలీలా మైదానంలో విజయదశమి రోజున 70 అడుగుల భారీ రావణ ప్రతిమ దహనము దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్ బాబు కోరారు. ఈ మేరకు బుధవారం కరీమాబాద్ ఆదర్శ కళ్యాణ మండపంలో మీడియా ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ బాబు మాట్లాడుతూ శుక్రవారం సద్దుల బతుకమ్మ, ఆదివారం రావణవధ కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మైసూర్ తర్వాత అంతటి స్థాయిలో వరంగల్ లో చాలా ఏళ్లుగా సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ల సహకారంతో ఉత్సవాలను ఈసారి మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు మంత్రి కొండ సురేఖ మరియు ఇతర జిల్లా ప్రధాన నాయకులు, ఉన్నత అధికారులు, ఇతర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉత్సవ ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్ మాట్లాడుతూ ఉత్సవాల ఏర్పాట్లకు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, కుడా, పోలీస్, రెవెన్యూ, ఫైర్, మత్స్యశాఖ, విద్యుత్తు, ఆర్ అండ్ బి తదితర శాఖల సంబంధిత అధికారులు లక్షలాదిగా వచ్చే ప్రజలకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోశాధికారి మంద వెంకన్న మాట్లాడుతూ దాతల సహకారంతో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏటా ఉత్సవాలకు సంబంధించిన జమా ఖర్చులను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఉత్సవాలకు ప్రతి ఏటా సుమారు 20 లక్షలకు పైగా ఖర్చు అవుతున్నదని అన్నారు. ఈ సమావేశంలో సహ కోశాధికారి శివమూర్తి, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు గోనే రాంప్రసాద్, నాగపురి రంజిత్, పొగాకు సందీప్, వెంకటేశ్వర్లు తో పాటు కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న జనగామ ఆటో డ్రైవర్




జనగామ అక్టోబర్ 09(ప్రజాజ్యోతి):-

జనగామ ఆటో డ్రైవర్ తన ఆటోలో పోగొట్టుకున్న బ్యాంగిల్స్ తిరిగి ఇవ్వడం జరిగింది.తేదీ 8 10 2024 రాత్రి సుమారు ఏడు గంటల సమయంలో హైదరాబాద్ నుండి వచ్చినటువంటి మహిళ కరకంచి మాధవి తన తల్లి గ్రామమైన పసరమడ్లకు వెళ్లడానికి జనగామ బస్టాండ్ ఇన్ గేట్ ఆటో అడ్డా వద్ద టీ స్ 27 టీ 7683 నెంబర్ గల ఆటోను బుక్ చేసుకుని పెసరమడ్ల కి వెళ్ళగా ఆటో డ్రైవర్ అయినటువంటి మార్గం వెంకటేశ్వర్లు తన ఆటోలో మర్చిపోయినటువంటి బ్యాగులు పోలీసువారికి అందజేసి పోలీసు వారి ద్వారా బాధిత మహిళ కి అందించినాడు ఇట్టి బ్యాగ్ నందు 3 తులాల బంగారం 20 వేల రూపాయల విలువైన బట్టలు కలవు నిజాయితీతో బ్యాగును తిరిగి అప్పగించిన ఆటో డ్రైవర్ను జనగామ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ దామోదర్ రెడ్డి అభినందించారు అలాగే ఆటో డ్రైవర్ అందరు కూడా ఇలా నిజాయితీతో ఉంటూ అందరికీ సహకరించాలని తెలిపారు.

## కేజీబీవీలో స్వీపర్ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

దేవరుప్పుల అక్టోబర్ 9, (ప్రజాజ్యోతి):-




దేవరుప్పుల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఒక స్వీపర్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ సుకన్య బుధవారం ఒక ప్రకటనలు తెలిపారు. అర్హులైన మహిళలు ఈనెల 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 8106916027 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగాలనే కల నెరవేరింది.

సెప్టెంబర్ 9, హనుమకొండ (ప్రజా జ్యోతి) :



కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలోని వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగిన చింతనూరి ప్రవీణ్ కుమార్ జిల్లా స్థాయిలో 29వ ర్యాంక్ సాధించారు. బుధవారం హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో ఉపాధ్యాయ నియామక పత్రం అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో తన విద్యా భాషాన్ని పూర్తిచేసి, బీఎస్సీ, డి.ఈ.డి పూర్తి చేశారు. బాలలను బావి పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి లక్ష్యంగా చక్కటి ప్రణాళికతో డీఎస్సీ (ఎస్ జీటీ) విభాగంలో ఫలితాల్లో 100 మార్కులకు గాను 78.2 మార్కులు సాధించారు. తమ తల్లిదండ్రులు చింతనూరు వెంకన్న- పద్మ ప్రవేట్ ఉద్యోగాల వైపు చూడకుండా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగాలని ఆశయం కుమారుడు ప్రవీణ్ కుమార్ నెరవేర్చడంతో కుటుంబ సభ్యులు గ్రామ స్థానికులు అభినందించారు.

# కాళేశ్వరం లో భూపాలపల్లి ఓ ఎస్ డి డీఎస్పీల ప్రత్యేక పూజలు



**కాళేశ్వరం అక్టోబర్09(ప్రజాజ్యోతి) :**

పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో బుధవారం భూపాలపల్లి ఓ ఎస్ డి బోనాల కిషన్ దంపతులు,భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆలయం మర్యాదలతో వారికి స్వాగతం పలికారు శ్రీ కాలేశ్వరం తీసిన స్వామికి అభిషేకం శుభ నందా దేవి ఆలయంలో అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ సూపర్ ఇండియన్ బుర్రి శ్రీనివాస్ వారికి స్వామి వారి శేష వస్త్రాలు అందజేయగా అర్చకులు ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాదాలను అందించారు.

# సరస్వతి అవతారంలో అమ్మవారు.

**- దర్శనం చేసుకుని పులకించిన భక్తజనం.**



**వెంకటాపురం అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని వేప చెట్టు సెంటర్ నందు వెంకటాపురం,వాజేడు మండలాల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.బుధవారం ఏడవ రోజు అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారి సన్నిధిలో పెన్నులు,పుస్తకాలతో పూజలు చేసి పిల్లలకు పంపిణీ చేశారు.ఆరవైశ్య మహిళలు తమ ఇంటి వద్ద నుంచి 55 రకాల ప్రసాదాలను చేసుకుని వచ్చి పూజలో పాల్గొని అమ్మవారికి సమర్పించారు.ఇట్టి ప్రసాదాలను భక్తులందరికీ పంచిపెట్టి భక్తి పర్యవశంలో మునిగిపోయారు.ఈ కార్యక్రమంలో పురోహితులు కొండూరు.శ్రీనివాస శర్మ,ఆలయ కమిటీ సభ్యులు వేల్పూరి. లక్ష్మీనారాయణ, బచ్చు. పూర్ణచందర్రావు, కలకోట. సంతోష్,బచ్చు. రవి, వేల్పూరి. శ్రీనివాస్, కొలిపాక. రాజేష్,సంక. శశిధర్, వేల్పూరి. రవి, వేల్పూరి. ప్రేమ్, వందనం. శీను,సోమా. శేఖర్,ఆర్యవైశ్య సంఘం మహిళలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓ తాజా మాజీ సర్పంచ్ పైసా వసూల్ అంతా నాదే

**-అధికార పార్టీ చెందిన నాయకుని రూటే సపరేట్**

**-గ్రామ కార్యదర్శి సైతం వసూళ్లలో పాత్ర ఉన్నట్లు గుసగుసలు**

**కాళేశ్వరం అక్టోబర్09(ప్రజాజ్యోతి) :**

మద్దులపల్లి గ్రామంలోని పలుగుల సెవెన్ క్వారీలో ఓ మాజి తాజా సర్పంచ్ గ్రామ అభివృద్ధి పేరుతో చీటీ లేకుండా పైసా వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గతంలో కూడా వసూలు చేస్తూ పార్టీ పెద్దలు మందలించడంతో ఆపిన ఆ తాజా మాజీ సర్పంచ్ మళ్లీ గ్రామా అభివృద్ధికి డబ్బులు ఇవ్వాల్సిందే అని ఇసుక లారీల డ్రైవర్లను వేధించి వస్సులు చేస్తున్నట్టు గ్రామంలోని కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నట్టుగా సమాచారం గ్రామానికి ఖర్చు పెట్టకుండా కార్యదర్శి సర్పంచ్ కలిసి అక్రమ వసూలు చేస్తున్నట్టుగా కొందరు వాపోతున్నారు. ఇదే గ్రామంలో గ్రామ కార్యదర్శిని గ్రామానికి చెందిన అభివృద్ధిపై ఖర్చు చేయాలని అడగగా ఏం చేసుకుంటారో చేసుకోండి అని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసినట్టుగా



గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉన్నత అధికారులు స్పందించి వసూలు చేసిన రూపాయలు గ్రామ అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారా లేక సొంతగా వాడుకుంటున్నారా అనే దానిపై ఆరా తీసి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి అక్రమాలకు ప్రోత్సహిస్తున్న వారిని ఉపేక్షించకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని వసుళ్ళ రాజాలపై కొరడా జూలిపిస్తారా లేదా అని వేచి చూడాల్సిందే

# ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ ఆధ్వర్యంలో మహనీరసన ర్యాలీ




**-ఏబిసిడి వర్గీకరణ చెయ్యకపోతే ప్రభుత్వ పతనం తప్పదు**

**-ఎమ్మార్పీఎస్ ఎంపీఎస్ ఇంచార్జి అంబాల చంద్రమౌళి మాదిగ.**

**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి ,అక్టోబర్ 9 :**

భూపాలపల్లి అంబేద్కర్ చౌరస్తా నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధినేత గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు కలెక్టర్ ఆఫీస్ గేటు ముందు నిరసన చేయడం జరిగింది ఈ సందర్భంగా అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ గారి ఉద్యమ ఫలితంగా సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో వర్గీకరణ చేస్తానని అన్నారు కానీ వర్గీకరణ చేయకముందే ఉద్యోగ నోటిఫికేషన్ ఉద్యోగ నియామకాలు ప్రకటించారు ఇది మరో రకంగా మాదిగలను మోసం చేయడమే ఏదైతే వర్గీకరణ చేస్తానని మాట ప్రకారం అమలు చేసే వర్గీకరణ చేసిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలి మాట తప్పిన ప్రభుత్వాన్ని తక్షణమే ఉద్యోగ నియమకాలను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వర్గీకరణ అయ్యేంతవరకు మందకృష్ణ గారికి పిలుపుమేరకు ఆందోళనలు నిరసన పోరాటాలు కొనసాగుతాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమానికి సంపూర్ణ మద్దతుగా జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లాఇంచార్జి అంబాల అనిల్ కుమార్ మద్దతు ప్రకటించారు పరోక్షంగా ప్రత్యక్షంగా మా మద్దతు ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బోల్లి బాబు మాదిగ సీనియర్ నాయకులు మారపాక లచ్చయ్య మాదిగ జిల్లా సీనియర్ నోముల శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ ఎం ఎస్ పి నియోజకవర్గం ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ మహాదేవపూర్ మండల సీనియర్ నాయకులు తూటీ చర్ల దుర్గయ్య మాదిగ టేకుమట్ల మండలం ఇంచార్జి రామ్ రామ్ చందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ మహాదేవపురం మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ మహా ముత్తారం మండలం అధ్యక్షులు పులియాల రాజయ్య మాదిగ భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు దోర్నాల అబ్బాస్ మాదిగ భూపాలపల్లి మండల సీనియర్ నాయకులు చిరుపంగ సంటి మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ మండల సీనియర్ నాయకులు నేర్పటి అశోక్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి మడిపల్లి సుమన్ మాదిగ సీనియర్ నాయకులు జీడి రాజన్న మాదిగ మంద కిరణ్ మాదిగ బోడికల శ్రీకాంత్ మాదిగ మంచినీళ్ళ వైకుంఠం మాదిగ కుమ్మరి అనిల్ మాదిగ గణపురం మండల నాయకులు కుక్క ముడి కుమార్ మాదిగ రేగొండ మండల అధ్యక్షులు సిలివేరి సంపత్ మాదిగ గొరికొత్తపల్లి మండల సీనియర్ నాయకులు బట్టు శ్రీనివాస్ మాదిగ మొగుళ్లపల్లి మండల ఇన్చార్జి రేణిగుంట్ల రవి మాదిగ మండల సీనియర్ నాయకులు వంతడుపుల సారంగపాణి మాది చిట్యాల మండలం అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు మాదిగ టేకుమట్ల మండల నాయకులు రేణిగుంట్ల శంకర్ మాదిగ మంద స్వామి మాదిగ కొయ్యల భద్రయ్య మాదిగ బోడికల శ్రీకాంత్ మాదిగ ఓడేడి శంకర్ పెరిక బాబు అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# బొమ్మల గుడిలో మహా చండీయాగం





**– అనంతరం మహా అన్నప్రసాద వితరణ**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):**

నగరంలోని కరీమాబాద్ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం (బొమ్మల గుడి) లో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వోగిలిశెట్టి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం అమ్మవారి జన్మ నక్షత్రం ఐన మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయంలో మహా చండీయాగం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శంకర్ శర్మ, భద్రకాళి దేవస్థాన అర్చకులు నీరజ్ శర్మ, రాజేందర్ శర్మ ల ఆధ్వర్యంలో మహా చండీయాగం, విశేష పూజలు జరిపి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మధ్యాహ్నం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సుమారు 1500 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు బొమ్మల్ల శ్వేత, తోపునూరి లావణ్య, జ్యోతి, టింగిల్ కార్ నాగరాణి, స్వప్న, సంజీవ్, శ్రీకాంత్, వొగిలిశెట్టి ప్రవీణ్, విశాల్, సంజీవరావు, రిత్విక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల్లో ప్రమాణాలు పాటించాల్సిందే

**– బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**
**– ఇంజనీరింగ్ పనుల బిల్లుల చెల్లింపుకై క్షేత్రస్థాయి పరిశీలనలు**
**– ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాలకు పెనాల్టీ విధించాలని ఆదేశం**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):**

ఇంజనీరింగ్ సంబంధిత నిర్మాణ పనుల్లో నిర్దేశిత ప్రమాణాలు పాటించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. అభివృద్ధి పనులు పూర్తయి బిల్లుల చెల్లింపు కోసం సిద్ధంగా ఉన్న వివిధ అభివృద్ధి పనులను బుధవారం కమీషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా నగరంలోని స్థంభంపల్లి, గాడిపెల్లి, నక్కలపెల్లి, శంభునీపేట, రంగశాయిపేట ప్రాంతాల్లో పర్యటించి కొలతలు వేసి డ్రైన్, సిసి రోడ్ ల పొడవు వెడల్పుతో పాటు నాణ్యతను ఎంబి బుక్ తో సరిపోల్చి పరిశీలించారు. హంటర్ రోడ్ లోని దుర్గ దేవి కాలనీ, ప్రశాంత నగర్ కాలనీ, ఫేజ్-3 లోటస్ కాలనీ, వంగపహాడ్ లోని కమ్యూనిటీ హాల్, యాదవ నగర్ ప్రాంతంలో నిర్మిత రోడ్ ను కొలతలు వేసి పరిశీలించారు. వంగపహాడ్ లో నిర్మించిన ఎస్ సి కమ్యూనిటీ హాల్ పెయింటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. హంటర్ రోడ్ ప్రాంతంలో పర్యటించి వివిధ దుకాణాల ట్రేడ్ లైసెన్సు లను తనిఖీ చేసిన కమీషనర్ ట్రేడ్ లైసెన్స్ లు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న మారుతి సుజుకి షో రూం, టైల్స్ దుకాణంతో పాటు పెట్రోల్ బంక్ వారికి పెనాల్టీలు విధించాలని ఎంహెచ్ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ రాజయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇన్చార్జ్ ఈ ఈ సంతోష్ బాబు, డి ఈ లు అజ్మీరా శ్రీకాంత్, రవి కిరణ్, శానిటరీ సూపర్ వైజర్లు భాస్కర్, నరేందర్, ఏ ఈ లు రాగి శ్రీకాంత్, మేనక, శానిటరీ ఇన్స్పెక్టర్ భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):**

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారద జిల్లా ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, అధికారులకు, మీడియా ప్రతినిధులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తీరొక్క పువ్వులతో తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీకగా, తెలంగాణ సంస్కృతిని ముందు తరాలకు అందించే విధంగా పిల్లలు మహిళలు ఆనందోత్సాహాలతో తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే అతిపెద్ద పండగ సద్దుల బతుకమ్మ అన్నారు. బతుకమ్మ... బతుకునిచ్చే అమ్మ అనే అర్థమ్మొచ్చేలా ఈ పండగను ఆది నుంచి ఆనవాయితీగా వచ్చే బతుకమ్మ పండుగను పితృ అమావాస్య మొదలుకుని 8 రోజుల వరకు చిన్న బతుకమ్మను భక్తి శ్రద్ధలతో పూజించి ఆడుకోవడం, తొమ్మిదవ రోజున పెద్ద బతుకమ్మను అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో మహిళలు పిల్లలు ఆడుకుని చెరువుల్లో నిమజ్జనం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పండగ ముఖ్య ఉద్దేశం ఆటపాటలలో మహిళల మానసిక స్థితిని ఉత్సాహపరచడంతో పాటు పాటల ద్వారా కుటుంబ బాంధవ్యాలను సంస్కృతి సాంప్రదాయాల ముందు తరాలకు అందించేలా పండగలు జరుపుకుంటాం అని అన్నారు. ఈ బతుకమ్మ పండుగను మహిళలు లయ బద్ధంగా అనుకరించే విధంగా ఒకరిని చూసి ఇంకొకరు నేర్చుకునే విధంగా ఈ ఆటను అందరు కలిసి ఒకే లయలో ఆడితేనే ఆ యొక్క ఆటను చూసే వాళ్లకు ఆనందంగా ఉంటుందని అన్నారు. ఒకరిని చూసి మంచిని నేర్చుకోవడంలో మనం ముందుండాలి చెడును విసర్జించి మంచి కోసం మనం చేసే ప్రయత్నంలో భాగమే బతుకమ్మ పండగ అని అన్నారు.

# పూలను దేవుళ్ళుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది..



**వరంగల్ తూర్పు అక్టోబర్ 09 ప్రజాజ్యోతి :**

నా ఆడపడుచులు అందరూ సంతోషంగా బతుకమ్మ పండుగ జరుపుకోవాలి.ప్రజలందరికి సద్దుల బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు.వరంగల్ తూర్పు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.ప్రజలకు,ఆడభిడ్డలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.. దేవుళ్ళను పూలతో పూజిస్తాం.పూలనే దేవుళ్ళుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అన్నారు..ఆడభిడ్డల కనుల పండుగ,తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ పండుగ అని, ఈ పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలన్నారు. వరంగల్ తూర్పు ప్రజలకు, ఆడభిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

# కష్టానికి ఫలితం దక్కింది ఉపాధ్యాయ వృత్తి నెరవేరింది



**గంగారం అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి) :**

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని కో మట్లగూడెం గ్రామానికి చెందిన దుర్గం రజిత జిల్లా స్థాయిలో 79 వ ర్యాంక్ సాధించింది బుధవారం ఎల్ బి స్టేడియంలో ఉపాధ్యాయ నియమక పత్రం అందించారు ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివి ఉపాధ్యాయ వృత్తి లక్ష్యంగా అహర్నిశలు లక్ష్యసాధన కోసం పోరాడి సాధించిన దుర్గం రజితకు కుటుంబ సభ్యులు పలువురు అభినందనలు తెలిపారు.

# బసిరెడ్డిపల్లి గ్రామానికి సౌండ్ బాక్స్ లు అందజేత

**–గ్రామ వాస్తవ్యులు తేలు అంజయ్య**

**బచ్చన్నపేట అక్టోబర్ 09(ప్రజాజ్యోతి):**

మండలంలోని బసిరెడ్డి పల్లి గ్రామంలో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు సౌండ్ బాక్సులు బసిరెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు తేలు అంజయ్య అందజేశారు. మంగళవారం గ్రామంలోని ఎస్సీ కాలనీ. పెద్దమ్మ గుడి వద్ద. గ్రామంలోని ప్రధాన కూడలిలో మూడు విలువైన సౌండ్ బాక్సులు మహిళలకు అందజేశారు. బాక్సులు అందజేసిన తేలు అంజయ్యకు గ్రామంలోని మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమకొండలో ఘనంగా కీర్తి మెడికల్స్ ప్రారంభం..



హన్మకొండ, అక్టోబర్09(ప్రజా జ్యోతి):

తెలుగు రాష్ట్రాలలో ఇప్పటికే 23 శాఖలు ప్రారంభించిన కీర్తి మెడికల్స్ నూతనంగా హనుమకొండ చౌరస్తాలో తన 24వ శాఖను ప్రారంభించారు. బుధవారం హనుమకొండలో నూతనంగా ఏర్పాటు చేసిన శాఖను ట్రాఫిక్ ఏసీపి సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అత్యాధునిక సౌకర్యాలతో వేలాది రకాల మందులతో ఫార్మసీ రంగంలో ప్రత్యేకతను కలిగి ఉన్న కీర్తి మెడికల్ రెండవ పెద్ద నగరమైన ఓరుగల్లులో శాఖను ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ లోకిరెడ్డి తిరుపతిరెడ్డి, డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ విశేషమైన అనుభవం అన్ని అర్హతలు గల వ్యక్తులతో దాదాపు 35వేల రకాల మందులతో నిర్వహిస్తున్నామని తెలిపారు. 24 గంటల సేవలే కాకుండా డోర్ డెలివరీ ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలకు ఉచితంగా డోర్ డెలివరీ కల్పిస్తున్నామని అన్నారు. జనరల్ సర్జికల్ బేబీ కేర్ మొత్తం మూడు ఫోర్ లలో వేర్వేరు విభాగాలు ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ వచ్చిన కస్టమర్ ఎక్కడికి వెళ్లకుండా ఉండాలనే తమ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ సతీష్ కుమార్,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సుల కు జెండా ఊపి ప్రారంభించిన అదనపు కలెక్టర్.




హనుమకొండ,అక్టోబరు 09 , ప్రజా జ్యోతి :

రాష్ట్ర వ్యాప్తంగా డిఎస్సీ2024లో ఎంపికైన అభ్యర్థులకు నియమాక పత్రాలను అందించేందుకు గాను బుధవారం హైద్రాబాదు ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్న సందర్భంగా హనుమకొండ జిల్లా నుండి ఎంపికైన (169) మంది అభ్యర్థులకు ఏర్పాటు చేసిన 4 ఆర్.టీ.సి బస్సులను అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి హనుమకొండ కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసంతి, విద్యాశాఖ అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మత్స్య సంపద పెంచాలి...






-మత్స్య కార్మికులకు 5లక్షల ఉచిత ప్రమాద భీమా..

-చేపల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 09, ప్రజా జ్యోతి :

చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత, చేప పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ధర్మసాగర్ రిజర్వాయర్ లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లికి, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్య సంపద పెంచాలని తద్వారా మత్స్య కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జలాశయాలలో నీరు సమృద్ధిగా ఉండడం వల్ల చేప పిల్లల పెంపకానికి అనువైన వాతావరణం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపలను దిగుమతి స్థాయి నుండి ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం శుభ పరిణామం పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జలాశయాలలో 45కోట్ల చేప పిల్లల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేసిందని అందుకోసం 52కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార్మిక సంఘాలలో సభ్యులైన ప్రతీ ఒక్కరికి 5లక్షల ఉచిత ప్రమాద భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. దేవాదుల ప్రాజెక్టులో మొట్టమొదటి రిజర్వాయర్ ధర్మసాగర్ రిజర్వాయర్ అని తెలిపారు. ధర్మసాగర్ రిజర్వాయర్ సాగు నీటితో పాటు త్రాగు నీటిని కూడా అందిస్తుందని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎవరెన్ని విమర్శలు చేసినా దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించినట్లు తెలిపారు. 2ఏళ్లలో దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. త్వరలోనే నక్కల తూము ద్వారా ధర్మసాగర్ రైతులకు సాగు నీరు అందిస్తామని అన్నారు. ప్రకృతి అందాలతో కూడిన ధర్మసాగర్ రిజర్వాయర్ మరియు దేవునూర్ గుట్టలను కలిపి ఎకో టూరిజం ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. రిజర్వాయర్ కు నాలుగు వైపులా ఉన్న కాల్వల ద్వారా చేపలు వెళ్ళిపోకుండా ఉండడానికి అవసరమైన ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. చేపల మార్కెట్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని వెంటనే గుర్తించాలని స్థానిక ఎమ్మార్వో కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపిడివో, మత్స్య శాఖ అధికారులు, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు సుధాకర్, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ముదిరాజ్ కులస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ప్రాంగణలో రావణ వద చేయవద్దు

- కలెక్టర్ కు వినతి పత్రం అందించిన దళిత సంఘాలు



హన్మకొండ, అక్టోబర్09(ప్రజా జ్యోతి):

రావణవద కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాంగణం ఎల్కతుర్తి కూడలి వద్ద చేయరాదని గత నాలుగు రోజులనుండి ఎల్కతుర్తి తహసిల్దార్, ఎంపీడీఓ , ఎస్సై , కార్యదర్శిలకు వినతి పత్రం అందించినప్పటికీ రావణవధా కార్యక్రమాన్ని చేయడానికి గ్రామస్తులు సిద్ధపడటంతో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 8న ఎస్సీ ఎస్టీ కమిషన్ హైదరాబాద్ వారికి ఫిర్యాదు చేశారు. దానిని కమిషన్ కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఆఫ్ వరంగల్ లకు ఫార్వర్డ్ చేయడంతో కలెక్టర్ బుధవారం దళిత సంఘాల వివరణ కోరారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎల్కతుర్తి అంబేద్కర్ ఆవరణంలో రావణ వద చేపట్టారాదని ముక్కుమ్మడిగా దళిత సంఘాలు కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. దానితో ఎస్సీ ఎస్టీ కమిషన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవరణలో రావణ నిర్వహించరాదని ఆదేశాలు జారీ చేశారని దళిత సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూముల సదానందం, మేకల చేరాల, చుంచు రాజేందర్, ద్యాగాల సారయ్య, గొర్రె థామస్, సాతూరి రాజమౌళి, ఆర్యన్, సాతూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆడుకునే గొప్ప పండుగ బతుకమ్మ





- ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి
- ఎన్పీడీసీఎల్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

**హన్మకొండ, అక్టోబర్09(ప్రజా జ్యోతి):**

మహిళలు ఆడుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. విద్యుత్ భవన్ ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయములో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యుత్ భవన్ , హనుమకొండ , వరంగల్ సర్కిల్ , ఈఆర్వో కేంద్రాల నుండి మహిళా ఉద్యోగులు, తీరొక్క పూలతో పేర్చిన భారీ బతుకమ్మలతో విద్యుత్ భవన్ కి వచ్చారు.ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో బతుకమ్మ ఒకటని , అందమైన పూల పండుగ అన్నారు. దసరా నవరాత్రుల సమయంలో తెలంగాణ ఆడబిడ్డలు పూలతో బతుకమ్మ పేర్చి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారన్నారు.9 రోజుల పాటు ఆనందోత్సవాల మధ్య మహిళలు ఆడుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. బతుకమ్మ పండుగ చిన్న పెద్ద అని తేడా లేకుండా సంతోషంగా అందరు ఆట పాటలతో ఉత్సవాలను జరుపుకుంటారని తెలిపారు.ప్రకృతి ఇచ్చిన అనేక రంగుల పువ్వులను ఏరికోరి తెచ్చి రంగు రంగు పూలతో అందంగా బతుకమ్మలు పేర్చి అందరూ ఒక దగ్గర గుమి కుడి బతుకమ్మ పాటలు పడుతూ ఆ గౌరీ దేవిని కొలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీఎండీ సతీమణి చాహత్ బాజ్ పాయ్, ఇంఛార్జ్ డైరెక్టర్లు బి. ఆశోక్ కుమార్, టి . సదర్ లాల్, వి. తిరుపతి రెడ్డి , టి .మధుసూదన్,సి.జి.ఎంలు, కిషన్ రవీంధ్రనాథ్ ,అన్నపూర్ణ , ప్రభావతి , సునీత , నాగరాణి , చైతన్య, హన్మకొండ , వరంగల్ సర్కిల్ మహిళా ఉద్యోగులు , ఇంజనీర్స్, అకౌంట్స్, పి అండ్ జి ఉద్యోగులు, ఆర్టిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదో రోజు ఎనిమిదో వార్డ్ లో ఘనంగా బతకమ్మ సంబరాలు

**డోర్నకల్ అక్టోబర్ ప్రజా జ్యోతి :**

డోర్నకల్ పట్టణంలోని ఎనిమిదో వార్డు కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఎడమకంటి రవి,రెడ్డబోయిన శంకర్ ఆధ్వర్యంలో ఎనిమిదో రోజు వెన్నెముద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపూలనే దేవుడిలా భావిస్తూ బతుకమ్మ ఉత్సవాలు జరపడం కేవలం మన రాష్ట్రంలోనే ఉందన్నారు. పండగ వాతావరణంలో తీరొక్క పూలతో కలర్ ఫుల్ గా జరుతున్న ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగ బతుకమ్మను అత్యంత వైభవంగా జరుపుకోవాలన్నారు. ఎనిమిదో వార్డు ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మ జరుపుకుంటారన్నారు. ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని కొనియాడారు. ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, కష్టాలను తొలగించాలని గౌరమ్మను ప్రార్థిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. తదనంతరం ఎనిమిదో రోజు బతుకమ్మ ప్రోగ్రాంలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ సునీల్, ఏఈ హారిక,వీరస్వామి బీక్కసాని రామకృష్ణ, సుమేర్ తదితరులు పాల్గొన్నారు



# 7వ రోజు శ్రీ సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు.

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి , అక్టోబర్ 09, ( ప్రజాజ్యోతి ) :**

మండలంలోని తాటికొండ గ్రామంలో మంగళ వారం రోజున కనక దుర్గా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయం లో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములలో భాగంగా 7 వ రోజు శ్రీ సరస్వతి దేవి అవతారంలో అమ్మ వారు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పురోహితుడు జీడికంటి వరుణాచార్యులు అమ్మవారికి పంచామృత అభిషేకం, అర్చన, నిత్య హెూమం, నిత్య పూర్ణా హుతి, శ్రీ సరస్వతి దేవి మూల మంత్ర యాగం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చనకార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం చిన్న పిల్లలచే అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితుడు జీడికంటి వరుణాచార్యులు మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 10 న శ్రీ దుర్గా దేవి, 11 న శ్రీ మహిషాసుర మర్దిని దేవి, 12 న శ్రీ రాజరాజే శ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆలయ నిర్వాహకులు పండుగ రాజేశ్వర్, పండగ బుచ్చయ్య, పండుగ కనక య్య, పర్శ రాజు, అక్కెనపెల్లి రాములు, ఎడమ నాగ రాజు,పండుగ రవి, పండుగ ఉప్పలయ్య, దామెర రాంబాబు, పోలు వికాస్, పండుగ సత్తయ్య, మావురపు రాజశేఖర్, వెంకటయ్య, నారబోయిన గోపాల్, పండుగ సుధాకర్,భక్తులు పాల్గొన్నారు.

# ఓకేషనల్ విద్యార్థులకు వృత్యంతర శిక్షణ.




**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 09 ( ప్రజాజ్యోతి ) :**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంప్రదాయ విద్యతో పాటు, వృత్తి విద్య కూడా అవసరమని, నూతన విద్యావిధానం (ఎన్ ఈ పి ) లో ఇందుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని మోడల్ స్కూల్ స్టేషన్ ఘనపూర్ ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ మండలంలోని ఆదర్శ పాఠశాల 20 మంది విద్యార్థులకు వివిధ టిసేవ, మీసేవ , బ్యూటీ పార్లర్ కేంద్రాలలో క్షేత్రస్థాయిలో 10 రోజులపాటు వృత్తి విద్య పై వృత్యంతర శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి తెలిపారు. ఆన్లైన్ లావాదేవీలు, వాటిలో ఎదురయ్యే వివిధ సమస్యలు, పరిష్కారాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు టీ సేవ నిర్వాహకుడు కుమారస్వామి పేర్కొన్నారు. బ్యూటీ వెల్నెస్ విద్యార్థులకు నేటి ఫ్యాషన్ రంగంలో వస్తున్న మార్పులు, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల పై శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ సాంబశివరావు, అధ్యాపకులు రామచంద్రారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సైని సన్మానించిన జంగిటి విద్యనాథ్



**బచ్చన్నపేట అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి ):**

మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.కె హామీదును బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్ కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మ కరుణాకర్ రెడ్డి. అల్వాల ఎల్లయ్య. ఆముదాల మల్లారెడ్డి. ఎండి మహబూబ్. దిడ్డిగ రమేష్. చింతల కరుణాకర్. గుర్రపు బాలరాజు. గణపురం నగేష్. అరకుల శ్రీనివాస్. కొయ్యడ శ్రీనివాస్. నీల పాపయ్య ఉన్నారు.